

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 19 డిసెంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08


వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు

# కలెక్టర్లకు దిశా నిర్దేశం

ముగిసిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫిరెన్స్

ముగింపు ఉపన్యాసంలో పీపీపీ వైద్య కళాశాలల సహా వివిధ అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి







**కడప బ్యూరో మేజర్‌న్యూస్ : అమరావతి కలెక్టర్ల సదస్సులో కలెక్టర్లకు సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై దిశా నిర్దేశం ముగింపు సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి తీసుకురాగలిగామన్నారు. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులకు రికార్డు స్థాయిలో ఒప్పందాలు కుదిరాయని,విద్యుత్ కొనుగోళ్లలో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.** పీపీపీ మెడికల్ కళాశాలలు నిర్మించేందుకు ముందుకు వస్తే అధికారంలోకి వచ్చాక జైల్లో పెడతామని కొందరు బెదిరిస్తున్నారు. ఇలాంటి కామెంట్లు చేయడం వారి రాజకీయ అజ్ఞానానికి పరాకాష్టకు నిదర్శనమన్నారు. పీపీపీతో అభివృద్ధి జరుగుతుంది. పీపీపీ పద్ధతిన ప్రాజెక్టులు చేపట్టినా. అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుందని నిబంధనలు ప్రభుత్వమే చేస్తుందన్నారు. ప్రైవేటు వారు నిర్వాహకులు మాత్రమే. సీట్లు పెరుగుతాయి. ఫీజు ఏమాత్రం పెరగదన్నారు. 70 శాతం ఎన్టీఆర్ వైద్యసేవ ప్రకారమే పేషెంట్లకు ఉచిత చికిత్స జరుగుతుందన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు రెండేళ్లలోనే సిద్ధం అవుతాయన్నారు. రాజకీయంగా విమర్శలు చేయొచ్చు కానీ, రౌడీయిజం చేస్తామంటే కంట్రోల్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం పీపీఏల రద్దుతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారన్నారు. విద్యుత్ సంస్థల్లో రూ.1,14,352 కోట్ల అప్పులు పేరుకుపోయాయన్నారు. రూ. 32,166 కోట్ల టారిఫ్ భారాన్ని ప్రజలపై వేశారు. రూ. 81 వేల కోట్ల అప్పులు కూడా తీసుకువచ్చారు. రూ.1,25, 633 కోట్ల మేర భారం డిస్కంలు, ట్రాన్స్ కోలపై పడిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.11,320 కోట్ల మేర భారం తగ్గించామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ప్రకటించాం. ప్రజలపై భారం మోపబోవటం లేదన్నారు. రుణ నిర్వహణ కూడా సమర్ధంగా చేస్తున్నామన్నారు. గత పాలకులు 13 శాతం వరకూ వడ్డీలకు అప్పులు తెచ్చారు... ఇప్పుడు ఆ రుణాలను రీషెడ్యూలింగ్ చేస్తున్నామన్నారు.

..మిగతా 2పేజీలో

ఈనెల 20న మెగా

# జాబ్ మేళా

వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి




**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఈనెల 20న మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్ రెడ్డి తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఆయన జాబ్ మేళా వాల్పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ధ్యేయంగా ముందుకెళుతుందన్నారు ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, అన్ని గ్రాడ్యుయేట్లు, పీజీలు, ఫార్మా, నర్సింగ్ చదివిన యువతీ-యువకులు పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు జస్ట్‌డయల్, రిలయన్స్, టాటా, అపోలో, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే కమలాపురం నుంచి సుమారు 500 మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా ఎక్కువ సంఖ్యలో ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా వరుసగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, అదే క్రమంలో ఈ మెగా జాబ్ మేళా కూడా కీలకంగా నిలవనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

హత్య కేసులో

# నిందితులు అరెస్ట్

కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీస్ జాగిలం 'సోను'

విలేకరుల సమావేశం లో డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరం, స్వరాజ్ నగర్‌లోని ఎన్జీవోస్ ప్లాట్స్ నందు శ్రీరామ నగర్‌కు చెందిన వల్లెపు వెంకటయ్య ఈనెల 11వ తేదీన హత్యకు గురయ్యాడని కడప డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు, గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అరుణ్ మృతుడు వెంకటయ్య చిన్ననాటి స్నేహితులని ఆర్థిక లావాదేవీలతో గొడవ పడడం జరిగిందని దీంతో కక్షపెంచుకున్న నిందితుడు అరుణ్ కుమార్, మృతుడు వెంకటయ్యకు మాయమాటలు

..మిగతా 2పేజీలో



అంగన్వాడీలు, టీచర్లకు ఎమ్మెల్యే

# స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** అంగన్వాడి సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరువగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ సెల్ ఫోన్‌లను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి గురువారం అంగన్వాడీలు, టీచర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ వంటి వివరాలను ఇకపై డిజిటల్ రూపంలో నమోదు చేయడం ద్వారా సేవలు మరింత సమర్థవంతంగా అదుతాయని, సాంకేతికతను వినియోగించుకుని విధులను బాధ్యతగా నిర్వహించాలని టీచర్లకు సూచించారు

ఇది ఆర్టీసీ బస్‌స్టాప్

# అనుకుంటే పొరపాటే..!

మండల కేంద్రమైన దువ్వూరులో స్టాపింగ్ లేదు

పట్టించుకోని అధికారులు

ప్రయాణికులకు తప్పని అవస్థలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండల పరిధిలోని కర్నూలు -కడప జాతీయ రహదారిపై జిల్లా సరిహద్దు అయినటువంటి మండలం. ఇది పేరుకే దువ్వూరు మండలం. ఈ మండల కేంద్రానికి నిత్యం ప్రజలు వివిధ పనుల కోసం వస్తూ ఉంటారు. కానీ ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే నరకయాతన తప్పడంలేదు. గంటలకొద్ది ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూడాల్సిందే. గత్యంతరం లేక సమయానికి చేరుకోవాలని ప్రాయాణికులు ఆటోల లో ప్రయాణం చేస్తారు. ఆర్టీసీ అధికారుల మాటలు ప్రజల ప్రయాణం కోసమే ఆర్టీసీ అంటూ ప్రకటనలు తప్ప, ఇది క్షేత్రస్థాయిలో మటుకు అమలు నోచుకోవడం లేదు. కేవలం హెూటల్ ఉంటే సరిపోతుంది ఆర్టీసీ అధికారులకు హెూటల్ వారు కేవలం ఒక బస్సుకు 150 రూపాయలు చెల్లిస్తే ఏ ఆర్టీసీ బస్సు అయినా ఇక్కడ ఆగాల్సిందే. హెూటల్ కూడా మండల కేంద్రమైన దువ్వూరు బైపాస్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర

..మిగతా 2పేజీలో

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం బీటెక్ రవి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చి, వారికి అండగా ఉండటమే తన ధ్యేయమని టీడీపీ నాయకులు బీటెక్ రవి పేర్కొన్నారు. గురువారం సింహాద్రిపురంలోని తన స్వగృహంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నియోజకవర్గం నుంచి వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఆయన, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు తానూ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, భరోసా ఇచ్చారు.

## భవన నిర్మాణం స్లాబ్ కోసం 4 లక్షలు ఎంపీ నిధులు మంజూరు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనుల కొరకై కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఎంపీ నిధుల నుండి 4 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటన వచ్చిన సమయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం తో కలిశారు. తమ సంస్థ తరపున నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం వివరాలు తెలుసుకున్న జగన్ భవన నిర్మాణానికి సహకరిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఈ నిధులు స్లాబ్ కొరకు మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి కి, ఎంపీ అవినాష్ రెడ్డి లకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి తరపున రాజు,ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

### డా. వినయ్‌కుమార్ రెడ్డి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 21న ఆదివారం మండల వ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో చెన్నూరులో గురువారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష-శిక్షణ సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమ ప్రాధాన్యత, బూత్‌ల నిర్వహణ, పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు.ముఖ్యంగా 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా వివరించారు.ఈ సమావేశంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగనవాడీ టీచర్లు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పల్స్ పోలియో బూత్‌లకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించి,పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,మురళీధర్,హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్యతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** పేదలకు వరం సీఎం సహాయ నిధి అని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ, 18,67,829 విలువైన చెక్కులను 40 మంది లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడంలో తాను ముందుంటానని, అనారోగ్యంతో ఆర్థికంగా చితికిన వారికి ఈ సహాయం ఎంతో ఊరట నిస్తుందన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయాలి

### ఈనెల 21 పల్స్ పోలియో
### టాస్క్ ఫోర్స్ సమావేశంలో అధికారులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిడిఓ కుళాయమ్మ సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. అలాగే సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా 51 బూత్ లను ఏర్పాటు చేసి, దాదాపు 0-5 వయసు గల 5345 మంది చిన్నారులు ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులు, సంరక్షకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత, సూపర్వైజర్లు స్వర్ణలత, సుభద్ర, ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, తాళ్లపల్లి పిహెచ్సి డా.నిహారిక, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సిబ్బంది అరుణాదేవి, అంకయ్య, బసయ్య, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు నూరేళ్లకు రెండు చుక్కలు ఎంతో అవసరం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** నిండు నూరేళ్లకు రెండు చుక్కలు ఎంతో అవసరం అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. పులివెందుల పట్టణంలోని భాగరాపురం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సూపర్వైజర్లు ఏఎన్ఎంలతో వారు సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా అర్బన్ హెల్త్ సెంటర్ లోనూ సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు ఇంటింటికి వెళ్లి చిన్న పిల్లలు ఉంటే తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని వారికి అవగాహన కల్పించాలన్నారు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలు పిల్లలు వారందరినీ గుర్తించి పోలియో చుక్కలు వేయాలన్నారు పిల్లల ఆరోగ్య సమస్యలతో ఉన్న సరే కచ్చితంగా పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్ స్నేహ, ప్రత్యూష, సతీష్ ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాది అవగాహన కొరకు ఆశా కార్యకర్తలకు పుస్తకాలు పంపిణి

### దోమల నియంత్రణ - మనందరి భాద్యత
### సబ్ యూనిట్ అధికారి - సిద్దయ్య



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** సింహద్రిపురం, బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులు డాక్టర్: కుమార్, డాక్టర్: హుస్సేన్ పీర్ ద్వారా ఆశా కార్యకర్తలకు డెంగ్యూ వ్యాధి అవగాహన పై పుస్తకాల పంపిణీ చేసి, చవ్వవారిపల్లె గ్రామములో దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన నిర్వహించి, కరపత్రాలు పంపిణి చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వృద్ధి అధికంగా ఉంటుంది. అందువల్ల ప్రజలు తమ ఇళ్లలో నిల్వ నీటిని తరచుగా ఖాళీ చేయాలి, నీటి ట్యాంకులకు, తోట్లు, డ్రమ్ములు లకు మూతలు పెట్టాలి అని దోమల కాటునుండి నుండి రక్షణ కొరకు దోమతెరాలు వాడాలి అని, అలాగే, జ్వరం వచ్చినప్పుడు తక్షణం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, పి. హెచ్. ఎన్. పద్మావతి, సూపర్ వైజర్. విజయలక్ష్మి, లక్ష్మీదేవి. సి. హెచ్. ఓ పవిత్ర, ఆరోగ్య కార్యకర్త నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసాయనాలు లేకుండా పండించిన వాటితో ఇమ్యూనిటీ పెంచుకోవాలి



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఐజీ కార్లర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మూడో రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వీడియో కాన్ఫరెన్సో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందికి వివరించడం జరిగింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సీనియర్ రామచంద్ర వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల పైన వచ్చే పురుగులు వాటి జీవిత చరిత్ర గురించి వివరించారు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కషాయాలు ద్రావణాలు ఎంత మోతాదు లోవాడుకోవాలన్నది క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు.

## తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు చెదిపిరాళ్ల భూపేష్ రెడ్డికి అభినందనలు

### జిల్లా టిడిపి రైతు విభాగ ఉపాధ్యక్షుడు పామూరి బాలిరెడ్డి



**కలసపాడు: మేజర్‌న్యూస్:** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా భూపేశ్ రెడ్డి నియమితులైన శుభవేళ వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పామురి బాలిరెడ్డి మాట్లాడుతూ సహోదరులు భూపేస్ రెడ్డి పార్టీలో చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేకంగా యువతకు ప్రాధాన్యత ఇవ్వడం మరువ లేనిదనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు యువ నాయకుడు బాలిరెడ్డి హృదయ పూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుండెపోటుతో ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ మృతి

### పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎం.టి విభాగంలో ఏ.ఆర్.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న పి.వసంత్ కుమార్ గురువారం తెల్లవారు ఝామున గుండెపోటుతో మృతి చెందారు. ఏ.ఆర్.ఎస్.ఐ మృతి పట్ల జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వ నాథ్ ఏ.ఆర్.ఎస్.ఐ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ స్వగృహం కడప నగరం భాకరాపేట స్వామి నగర్ లోని పార్థివ దేహానికి పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న వసంత్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ 1992 బ్యాచ్ కు చెందిన వారు. భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

## బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడికి 5 సం॥ల జైలుశిక్ష, రూ.1,000 జరిమానా

### బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివై.జె పద్మశ్రీ..



బి కోడూరు, మేజర్‌న్యూస్ : బి.కోడూరు పి.ఎస్ పరిధిలో 6 సం.ల క్రితం జరిగిన కిడ్నాప్ కేసులో ముద్దాయికి 5 సం.ల జైలుశిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వై.జె పద్మశ్రీ గురువారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాలులోకి వెళితే బి. కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోనిబి. కోడూరు మండలం, అక్కుపాలెం గ్రామానికి చెందిన 16 ఏళ్ళ మైనర్ బాలికను, 06.01.2019న అదే గ్రామానికి చెందిన కంబగండ్ల ఓటయ్య కుమారుడు నవీన్ (21 సం.) మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి అనుభవిం చాలనే ఉద్దేశ్యంతో అమ్మాయిని తీసుకువెళ్లడంతో. అతనిపై కిడ్నాప్ పై అమ్మా యి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బి.కోడూరు పి.ఎస్ అప్పటి ఎస్.ఐ ఘన మద్దిలేటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బాలికను కిడ్నాప్ చేసిన ముద్దాయిని గుర్తించి అరెస్టు చేసి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసును బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి వై.జె పద్మశ్రీ కేసును విచారణ జరిపి ముద్దాయిపై నేర నిరూపణ కావడం తో ముద్దాయికి న్యాయమూర్తి 5 సం.లు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసును సమర్ధవంతంగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. కృష్ణ కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. సద రు కేసును సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకున్న బద్వే లు రూరల్ సి.ఐ కృష్ణయ్య, అప్పటి ఎస్.ఐ ఘన మద్దిలేటి ని కోర్టు కానిస్టేబుల్ రమణ, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్ లను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినం దించారు. మహిళలు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు వారిపై ఇతర నేరాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారిపై రౌడీ షీట్లు తెరవడంతో పాటు, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని కడప జిల్లా ఎస్.పి హెచ్చరించారు.

## నేడు కానగూడూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

### విద్యుత్ ఏఈ రాజ్ కుమార్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నేడు కానగూడూరు విద్యుత్ సబ్ స్టేషన్ నందు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని దువ్వూరు విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. గురువారం ఏఈ రాజ్ కుమార్ మాట్లాడుతూ కానగూడూరు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఇడమడక ఫీడర్ నందు నేడు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించవలసిందిగా తెలిపారు

## క్షణకు ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్ హాజరు కావాలి




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప జిల్లాకు పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన లోకల్, నాన్ లోకల్ అభ్యర్థులు తమకు కేటాయించిన శిక్షణ కేంద్రాలలో పురుషులకు పీటీసీ కళ్యాణి డ్యామ్ - తిరుపతి, మహిళలకు పీటీసీ - ఒంగోలు ఈనెల 21వ తేదీ నుండి 9 నెలల శిక్షణ పొందవలసి ఉంటుంది. ఈ సందర్భంగా పై శిక్షణకు సంబంధించిన ముందస్తు ప్రక్రియలో భాగంగా, ఎంపికైన అభ్యర్థులందరూ 21.12.2025 తేదీన ఉదయం 7:00 గంటలకు కడప జిల్లా పోలీసు కార్యాలయానికి క్రింద తెలుపబడిన పత్రాలను తప్పనిసరిగా తీసుకురావలసినదిగా కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు.

**అభ్యర్థులు తీసుకురావలసిన పత్రాలు:**

అన్ని ఒరిజినల్ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు మరియు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలు. ఎస్బిఐ బ్యాంక్ లో స్టయిఫండ్ శాలరీ జమ నిమిత్తం ఎస్ బి అకౌంట్ ఓపెన్ చేసి పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపి, 10000 రూపాయలు - తిరిగి ఇవ్వబడే కాషన్ డిపాసిట్, మెస్ కొరకు. సర్వీస్ బుక్ - 01 పోలీస్ డిపార్ట్మెంట్. స్టాంప్ సైజ్ ఫోటోలు - 06 ఐడెంటిటీ కార్డు / ఆరోగ్య భద్రతా కార్డు కొరకు. రూ.100/- స్టాంప్ పేపర్‌పై అగ్రిమెంట్ బాండ్. అనంతరం, అదే రోజు అనగా 21.12.2025 వ తేదీన తనిఖీ చేయబడిన అభ్యర్థులను 9 నెలల శిక్షణ నిమిత్తం అవసరమైన లగేజీతో సహా, పురుష అభ్యర్థులు - పీటీసీ, తిరుపతి శిక్షణ కేంద్రానికి, మహిళా అభ్యర్థులు - పీటీసీ, ఒంగోలు శిక్షణ కేంద్రానికి బయలుదేరాల్సి ఉంటుంది. కావున, ఎంపికైన అభ్యర్థులందరూ అవసరమైన అన్ని వస్తువులతో సిద్ధంగా హాజరు కావాలని కోరారు.

## నిరభ్యంతర పత్ర వ్యవధి పెంపు హర్షణీయం

### కృష్మా జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించి అగ్నిమాపక శాఖ ద్వారా జారీ చేసే నిరభ్యంతర పత్ర వ్యవధిని రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల పెంపుపై గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(కృష్మా)జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి హర్షణీయమని వెల్లడించారు. ఎన్‌ఓసి పత్ర వ్యవధిని ఒక సంవత్సరం నుండి ఐదేళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 178 విడుదల చేసిందన్నారు. యువగళం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ప్రైవేట్ విద్యా సంస్థలకు ఇచ్చిన హామీ మేరకు ఆ జీఓ విడుదల చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జీఓ విడుదలకు చొరవ చూపిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, రాజశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫేర్‌కు విద్యార్థులు ఎంపిక

### మండల విద్యాధికారి బేబీ




**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురంలో జరగనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ కు కమలాపురం విద్యార్థిలు ఎంపికయ్యారని ఎంఈఓ బేబీ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కమలాపురంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన విజయవంతంగ ఉపాధ్యాయులు విద్యార్థుల కృషి పట్టుదలతో, నిర్వహించబడిందనరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థులకు శాస్త్రీయ ప్రక్రియను కనుగొనడంలో సహాయపడటమే కాకుండా ప్రపంచంలోని అత్యుత్తమ మరియు ప్రకాశవంతమైన బాల శాస్త్రవేత్తల నుండి కొత్త మరియు ఉత్తేజకరమైన శాస్త్రీయ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో సహాయపడతాయనారు విద్యార్థుల ప్రదర్శనలను అభినందిస్తూ వారు భవిష్యత్తులో మరింత కొత్త ఆలోచనలతో ప్రాజెక్టు రూపొందించాలని తెలిపారు. ఈ మండల స్థాయి ప్రదర్శన నుండి ఏడు విద్యార్థుల గ్రూపు ప్రదర్శనలు,రెండు వ్యక్తిగత విద్యార్థుల ప్రదర్శనలు, రెండు ఉపాధ్యాయ ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎన్నిక కావడం అయినదనారు జిల్లాస్థాయి పోటీలు ఈనెల 20న డిగ్రీ పీజీ కళాశాల కమలాపురం నందు నిర్వహించబడునని తెలిపారు.

## నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు ముఖ్యమంత్రి గారు..

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ భృతి హామీని ఎప్పటి నుండి అమలు చేస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. గురువారం బద్వేల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పిస్తామని, ఉద్యోగం వచ్చినంతవరకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చాయి. సూపర్ సిక్స్ హామీలలో ఇది ప్రధానమైన హామీ. యువత ఈ హామీని నమ్మి కూటమి పార్టీలకు ఓటు వేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేటందుకు ఇది ప్రధానమైన కారణం. కానీ దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఈ హామీ అమలు కాలేదు. 3000 రూపాయలు కాదు కదా మూడు పైసలు కూడా ఇవ్వలేదు. ఈ 18 నెలల్లో ఒక్కొక్క నిరుద్యోగికి 54000 రూపాయలచొప్పున ప్రభుత్వం ఎగ్గొట్టిందిఅన్నారు. నిరుద్యోగిత శాతం ఆంధ్రప్రదేశ్లో ఎక్కువగా ఉండడం సోచనీయం.నిరుద్యోగిత శాతం జాతీయ స్థాయిలో 5.2 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్లో 8.2 శాతంగా ఉండడం గమనార్హం. పురుషుల్లో 7.2% ఉండగా మహిళల్లో 10.1 శాతం ఉంది. మన పొరుగురాష్ట్రాలైన తెలంగాణలో నిరుద్యోగిత శాతం 5.7 శాతం, కర్ణాటకలో 2.8%, తమిళనాడులో 2.8% ,కేరళలో 8 శాతం ఉండగా మన రాష్ట్రంలో 8.2 శాతం ఉంది. యువతను నమ్మించి మోసగించడం భావ్యం కాదు .ఇప్పటికైనా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ,వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి అచ్యుతరాజు, కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ శాఖ అధ్యక్షులు పగడాల నరసింహులు, బద్వేలు గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు హిందూ సమ్మేళన కరపత్రం విడుదల



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** హిందూ సమ్మేళనం ఈనెల 21న ఆదివారం జరిగే కార్యక్రమానికి కరపత్రం విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో కడప రోడ్డు శివుని మాన్యం వీధి వినాయక గుడి ఆవరణంలో మహిళామూర్తులు, హిందూ సమ్మేళన సమితి సభ్యులు కరపత్రం విడుదల చేసి మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం బద్వేల్ రోడ్డు బ్లూ బెల్స్ హై స్కూల్ నందు జరిగే కార్యక్రమంలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మనమంతా గడప లోపల కులం గడప దాటితే మనమంతా హిందువులమన్నారు. మహిళా మూర్తులు హిందూ సమ్మేళన సమితి సభ్యులు పట్టణంలో బయలుదేరి ప్రతి వార్డులో తిరుగుతూ ప్రతి ఇంటికి కరపత్రం పంచుతూ కుటుంబ సభ్యులకు అందరినీ ఆహ్వానం పలుకుతూ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి తలపెట్టిన ఈ కార్యక్రమం ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం నిర్వహించనున్న ఈ సమ్మేళనం మన మైదుకూరు పట్టణంలో అందరూ పాల్గొనాలని అంతేకాకుండా ప్రతి గ్రామం నుంచి వందలాది మంది కుటుంబాలతో మరియు బంధుమిత్రులతో పాల్గొనేలా ప్రయత్నం చేయాలని మన హిందూ ఐక్యతను సాధిద్దాం అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన బాలాజీ గ్రూప్స్ ఎండి కె.వి.



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు బాలాజీ గ్రూప్స్ ఎండి కుప్పం వెంకటసుబ్బారావు మాజీ ఎమ్మెల్యే విజయమ్మను స్థానిక టిడిపి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించారు. గత కొద్ది రోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాజీ ఎం డి కె వి సుబ్బారావు ఆయన తరుపున దాదాపుగా 30కుటుంబాల ఆర్య వైశ్య కుటుంబ సభ్యులను రితీష్ రెడ్డి టిడిపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. టిడిపి పార్టీలో చేరిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ఆర్యవైశు ్యలకు సముచిత స్థానం కల్పించే వారమని అదే విధంగా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా గుర్తింపు కలిగే లా రాజధాని లో దాదాపుగా 8 ఎకరాలు స్థలాన్ని కేటాయించి అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక స్మృతి వనాన్ని అదేవిధంగా 58 అడుగుల కాన్స విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పముతో శ్రీకారం చుట్టారన్నారు. బద్వేల్ నియోజకవర్గం పరిధిలో ఆర్యవైశ్యులకుఏ అవసరమొచ్చిన బద్వేల్ టిడిపి కార్యాలయం అన్నివేళల తెరిచే ఉంటాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కెవి సుబ్బారావు టిడిపి పార్టీ లోకి రావడం వల్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట బద్వేల్ సీనియర్ టిడిపి నాయకుడు రైస్ మిల్లు ప్రసాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ గుబ్బ మధుల పల్లె సత్యం వైభవ్ ప్రసాద్ బంగారం గాడి రవి . ఎలక్ట్రికల్ రవి . మాలపాటి సురేంద్ర బెస్తవేముల శ్రీనివాసులు వస్త్రం సుధాకర్ ఉప్పు సుబ్బా రావు కొలిశెట్టి కృష్ణ ఎల్లనూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కృషి

### వన్ టౌన్ సీఐ శ్రీరామ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కృషి చేస్తానని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ తెలిపారు. గురువారం ఆయన వన్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కృషి చేస్తానని, ఇందుకోసం ప్రజల సహకారం అవలరమన్నారు. కర్నూలు జిల్లా ఆదోని 1 టౌన్ నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ వున్న సిఐ తిమ్మారెడ్డి ఇటీవలే కడప విఆర్‌కు వెళ్లారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన బి కోడూరు వైసీపీ నాయకుడు



**బి కోడూరు, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గము బికో దూరు మండలం వైసీపీ నాయ ుకుడు బి కోడూరు మడలం జెడ్పిటిసి సభ్యుడు సంగటి దావీ దు కుమారుడు ఎస్. రాజశేఖర్ వైఎస్ఆర్సిపి నాయకుడు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కార్యాలయం నందు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా భీకోడూరు మండలంలోని పలు సమస్య లపై ఆయనకు వివరించగా త్వరలో అన్ని సర్దుకుంటాయని రాబోయే స్థానిక ఎన్నికలలో మీ వంతు బాధ్యతగా వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు అన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చిన వైసీపీ పార్టీ కార్యాలయం అన్ని వేళల తెరిచే ఉంటాయని కూటమి ప్రభుత్వంలో మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేసిన అదే ర్య పడవద్దు అని స్థానిక నాయకుల సమైక్యంగా చర్చించి మీ సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని అని సందర్భంగా తెలిపినట్టు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు.

## జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బాషా అథ్లెటిక్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక టీవీఆర్ హైస్కూల్ సమీపంలో బాలురకు, బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం అయ్యాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు కరపత్రాలు అందించబడ్డాయి. ఈ క్రీడలలో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారుల వివరములు 16 లోపు బాలురు 2 కిలోమీటర్ల పి ఇస్మాయిల్, పి ఫరీద్ భాష, 18 లోపు బాలురు 6 కిలోమీటర్ల ఎస్ షాహిద్, వి పవన్, 20 లోపు బాలురు 8 కిలోమీటర్ల ఎల్ రాంభూపాల్ రెడ్డి, ఎస్ దాదా దస్తగిరి, పురుషుల 10 కిలోమీటర్లు హర్ష, 16 లోపు బాలికల కిలోమీటర్లు ఎస్ లాల్ బి, షేక్. ఫాతిమా నస్రిన్, 18 లోపు బాలికలు 4 కిలోమీటర్ల ఎం రాధా, ఎస్ షాహిన్ ఈ క్రీడాంశాలు నిర్వహించబడ్డాయి ఇందులో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కాబడ్డారు వీరిని 24-12-2025 వ తేదీ బుధవారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్(దూరపు పరుగు పందెం) మన వైయస్సార్ కడప జిల్లా తరుపు ప్రాతనిధ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులుబీ - లక్ష్మి, రాఘవ, నాగేశ్వరరావు, సంజీవ్, శివ,సీనియర్ క్రీడాకారులు సికిందర్, సలీం సహకరించారని వారందరికీ నిర్వాహకులు ఆహ్మర్ భాష , కార్యదర్శి భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

## మానసిక రగ్మతలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి డాక్టర్, మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్ . కవితా ప్రసన్న ఆధ్వర్యంలో మండల పరిధిలోని దువ్వూరు కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాల నందు మానసిక రుగ్మత పైన స్కూల్ పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవితా మాట్లాడుతూ పిల్లలు చదువు మరియు క్రీడలు, యోగ, ధ్యానంమీద ద్యాస ఉంచాలని, హాలిడేస్ సమయంలో, స్కూల్ నుండి ఇంటికి పోయి న తర్వాత టీ వి, సెల్ ఫోన్ నందు యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, పబ్జి గేమ్స్ చూడకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ ఎనిమిది గంటలు నిద్ర పోవాలని తెలియ చేశారు, పరీక్షలు సమయం లో వత్తిడి కి గురికాకుండా పరీక్షలు ఫెయిల్ అయినా కుంగుబాటుకు గురి కావద్దని మరల పరీక్ష రాయవచ్చు అని తెలియ చేసారు. తీవ్రమైనమానసిక వత్తిడి అనేది మెదడు అంతరాయం కలిగిస్తూ జ్ఞాపక శక్తిని కోల్పోతుంది, దానివల్ల రోజువారి జీవితం కష్టంగా మారుతుంది ఇది ప్రాణాంతకం కాదు, కానీ ప్రమాదకరమైన ప్రవర్తనకు దారి తీయవచ్చు. మూడింట ఒక వంతు మందిలో లక్షణాలు కాలక్రమేనా తీవ్రమవుతాయి పది శాతం మంది ఆత్మహత్య చేసుకుంటారు అందువల్ల సక్రమంగా చికిత్స చేయిస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలి, అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం శుక్రవారం జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు నందు ఓపికి వస్తే ఉచితముగా అవసరము అయిన వారికీ మందులు, కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. ప్రతి నెల మూడవ గురువారం దువ్వూరు ఆసుపత్రి కి వస్తానని ఆమె తెలిపారు. అనంతరం పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని డాక్టర్ పరిశీలించారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ రోషిణి, పాఠశాల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఏఎన్ఎం మాధవిలత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, సిహెచ్ఓ శ్రావణి ఆశావర్కర్ పద్మావతి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికకు శిశు జననం

### విచారణ చేపట్టిన పోలీసులు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్సీ కాలనీకీ చెందిన ఓ మైనర్ బాలిక(14)శిశువుకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే వేంపల్లెలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో(డ్రాప్ ఓట్) ఆ బాలిక 8వ తరగతి చదువు తోంది. బాలిక తల్లిదండ్రులు లేనందున, ఇక్కడ నానమ్మ ఇంట్లో ఉంటుంది. అయితే బాలిక గర్భం దాల్చినందున విపరీతమైన నొప్పుల వల్ల పులివెం దులలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విష యంపై ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత సమక్షంలో ప్రస్తుతం ఆ బాలిక, బిడ్డ కడప రిమ్స్ ఆసుపత్రిలోని ఒన్ స్టాప్ సెంటర్‌లో ఉన్నారు.

## ఎస్ ఐ,జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లా డుతూ వాహనాల పత్రాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్, లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ సర్టిఫికెట్‌లను పలు వాహనాలను పోలీసులు పరిశీలించారు. అలాగే నిబంధనలు పాటించని పలువురు వాహనదారులపై ఫైన్లు విధించాము అని ఆయన అన్నారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ముఖ్య సూచనలు వివరించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణం నష్టం తగ్గుతుందని, ఇంటి వద్ద మీ అమ్మా,నాన్న, మరియు భార్య,పిల్లలు, ఎదురుచూస్తూ ఉంటారు. మీరు వారిని మనసులో పెట్టుకుని ప్రయాణం నిదానంగా హెల్మెట్ ధరించి వెళ్లాలని వారికి ఆయన వివరించారు. అలాగే సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలు వాటిని సహకరించాలని ఎస్సై జగదీశ్వర్ రెడ్డి సూచించారు. ఇటువంటి చెక్‌అప్స్‌ను తరచుగా నిర్వహి స్తామని ఆయన తెలిపారు.

## అప్పుల్లో ఆస్కార్ అవార్డు దక్కించుకున్న కూటమి ప్రభుత్వం: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్ర భుత్వం అప్పుల్లో ఆల్‌టైమ్ రికార్డు సాధించిందని, ఈ ఘనతకు "అప్పుల్లో ఆ స్కార్ అవార్డు" ఇవ్వవ చ్చని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం ఖాజీపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలోనే రూ.2 లక్షల 65 వేల కోట్ల మేర అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు నెలల్లోనే, ఆంధ్రప్రదేశ్ కంటే నాలుగు రెట్లు పెద్దదైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం రూ.9,322 కోట్ల అప్పు చేయగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం రూ. 63,052 కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం బ్యాంకులు, వివిధ సంస్థల నుంచి రూ.63,500 కోట్ల మేర అప్పులు చేయడం దురదృష్టకరమన్నారు.

**ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగింపు దుర్మార్గం**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి, "వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్"గా పేరు మార్చడం అత్యంత దుర్మార్గమని తులసి రెడ్డి మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. పేరు మార్చడమే కాకుండా, పథకం నిధుల భారం రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు భరించగా, నూతన మార్గదర్శకాల ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాల్సి రావడం రాష్ట్రాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు పెను ఆర్థిక భారంగా మారుతుందన్నారు. ఇంత జరుగుతున్నా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు మౌనంగా ఉండి మోడీ ప్రభుత్వానికి మద్దతు తెలపడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ ఫయాజ్, ఎంపీటీసీ కరీమునిషా, హాజీ గౌస్, రమణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు పోరాటం

## కలెక్టరేట్ వద్ద ఆందోళనలో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** సామాన్యులకు వైద్య విద్య, వైద్యం దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జివో నెం 590, 107 108లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు ప్రధాన గేట్లు తోసుకొని కలెక్టర్ చాంబరు వద్ద బయటాయిచి ఆందోళన చేశారు, పోలీసులకు, ఉద్యమకారులకు తోపులాటతో ఉద్రిక్తత నెలకొన్నది. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనది అన్నారు. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుంది అని హెచ్చరించారు. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య అన్నారు. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది కేవలం వైద్య విద్య వెనుక ఉన్న సామాజిక లక్ష్యాన్ని కాకుండా, ఆ విద్యకు అనుబంధమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేద ప్రజల వైద్య సేవలకు కూడా దూరం కలిగిస్తుంది. ప్రభుత్వ రంగంలోని స్థిరమైన ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకి అందకుండా పోతాయి. ప్రజల ఆరోగ్య హక్కులు, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థలు విచ్ఛిన్నమవుతాయి అని పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జివో నెం: 590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గమన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి విధానం వలన ప్రభుత్వ భూములు, భవనాలు, వసతులు, కాలేజీల ఆనుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతులల్లోకి వెళ్లిపోతాయి. మొత్తం 1,500 సీట్లు త్వరగా అందుబాటులోకి వస్తాయని, అందులో 75 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద పేదలకు లభిస్తాయని ప్రభుత్వం చెబుతున్నా, 25 శాతం యాజమాన్య కోటా సీట్లను (375 సీట్లు) ఒకొక్కటి రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు విక్రయించే అవకాశం ఉంది. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలకి వైద్య విద్య అందని ద్రాక్షగా మారడమేగాక వైద్యవిద్యలో నాణ్యత, పారదర్శకత లోపించే ప్రమాదముంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచిత వైద్యసేవల కోసం అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతున్నా, మిగిలిన 30 శాతం చెల్లింపు పడకల కారణంగా అత్యవసర పరిస్థితులలో పేదలకు చికిత్స అవకాశాలు తగ్గే ప్రమాదముంది. ప్రజలకు ఆరోగ్య సేవ లోపిస్తుంది. పేద, రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్య సీట్లు అందకుండా పోతాయి. ఇది ప్రభుత్వ ఉద్యోగ భద్రతను, రిజర్వేషన్ హక్కులను బలహీనపరచడమే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జివో నెం: 590 తక్షణమే ఉపసంహరించాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ కడప జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, వీరశేఖర్, వేణుగోపాల్, విజయలక్ష్మి ,సుబ్బారెడ్డి , సుబ్రహ్మణ్యం , చంద్రశేఖర్, బాదుల్లా, బాల ఓబయ్య, గంగా సురేష్, మద్దిలేటి, వెంకట రాములు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, కే మునయ్య, ఇమ్మానుయేలు, పివి రమణ, రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి శివతేజ, ఎల్ చంద్ర, బి అరుణ్ కుమార్, సాధకు, రాఘవ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్, శరత్ కుమార్, శివ నాగేంద్ర, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, నారాయణ, పడిగే వెంకటరమణ, విజయమ్మ, టి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువజన వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన యూత్ నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని గురువారం వైకాపా యువజన విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకుర రవికుమార్, పులివెందుల నియోజకవర్గం బీసీ సంఘ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, గజ్జల ఆదినారాయణ రెడ్డి, ప్రేమ్ రెడ్డి పుల్లారావులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల స్థితిగతులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో యువత ముందుండి ఎన్నికల సజావుగా జరిపించాలని, వైకాపా పార్టీ గెలిపియంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో కుట్రలు పండుతుందని వాటిని యువత సమర్థవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న 2.0లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.

## సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌కు వైవియూ విద్యార్థులు




**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఈ నెల 19 నుంచి 23 తేదీ వరకు హిందూస్తాన్ యూనివర్సిటీ లో జ 39 వ ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యార్థులు, టీమ్ మేనేజర్లు బృందం గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కల్చరల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయభారతి మాట్లాడుతూ లలిత కళ విభాగం విద్యార్థులు ధనంజయ (పెయింటింగ్), గణేష్ (శిల్పం), పునీత్ (రంగోలి), అరవింద్ (కార్టూన్) దేవదాస్ (పోస్టర్ పెయింటింగ్), విజయ్ (కోలేజ్) రంగం లలో 40 విశ్వవిద్యాలయం విద్యార్థుల తో పోటీ పడనున్నారని తెలిపారు. టీమ్ మేనేజర్ లు గా లలిత కళా విభాగం అధ్యాపకులు చదలవాడ వెంకటేష్, బి. ఈరప్ప లు వ్యవహరిస్తున్నారని వివరించారు. ఈ సందర్భం గా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ , కల్చరల్ సెల్ సభ్యుడు , లలిత కళా విభాగం అధిపతి డాక్టర్ . కోట మృత్యుంజయ రావు యువజనోత్సవాలలో పాల్గొనే విద్యార్థులను అభినందించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన ఎస్టీ సెల్ కడప నగర అధ్యక్షులు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు నాసారి నాగేంద్రప్రసాద్ ( బుజ్జి) బుధవారం విజయవాడ లోని తాడేపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కడప నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాసారీ నాగేంద్రప్రసాద్ కు మెడలో శాలువా వేసి పార్టీ అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కడప జిల్లాలో పనిచేయాలని ఆయనకు తెలిపారు. నాగేంద్ర ప్రసాద్ (బుజ్జి ) మాట్లాడుతూ నన్ను నమ్మి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం నగర కార్పొరేషన్ ఎన్నికల్లో విజయ డంక మోగించేందుకు తను సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యుటిఎఫ్ గోపవరం మండల కమిటీ ఎన్నిక

### -అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్



**గోపవరం మేజర్‌న్యూస్ :** యుటిఎఫ్ గోపవరం మండల నూతన కమిటీని. గురువారం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పరిశీలకులుగా, జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల గౌరవాధ్యక్షులుగా మాతంగి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులుగా ఎస్.మస్తాన్ వలి, సహాధ్యక్షులుగా వై.వెంకటరమణ, జి.అనురాధ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రామచంద్రయ్య, ట్రెజరర్‌గా బి.ఓబన్న, మండల కార్యదర్శులుగా పి.మల్లేశ్వర్ రెడ్డి, కె.నరసింహులు, ఎం.రమేష్, బి.కమలమ్మ, ఎం.రమణయ్య, నరసింహులు, పి.రామనరసారెడ్డి, కె.వి.ఎన్.సాహితి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వీరదాసరి క్రిస్టఫర్, పి.తిరుపాల్ రెడ్డి, ఎం.రామచంద్రయ్య, ఎస్.మస్తాన్ వలి, పి.విశ్వనాథ్ రెడ్డి, పి.నరసింహులు, ఎ.రాఘవేంద్ర,, సి.వి. రమణ, ఎం.వెంకటసుబ్బయ్య, పి.సి.హెచ్. వెంకటరమణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## జిల్లా అధ్యక్షునిగా భూపేష్ నియామకం హర్షనీయం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డిని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమించడం హర్షినీయమని ముద్దనూరు మండలం ప్రముఖ నాయకుడు కుడుముల శశిధర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీని సమర్థవంతంగా నడిపించే శక్తి, సామర్థ్యాలు భూపేష్ సుబ్బరామిరెడ్డికి ఉన్నాయన్నారు. భూపేష్ నాయకత్వంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కాగలదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూపేష్ సుబ్బరామిరెడ్డిని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా నియమించడం పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఈ నియామకంపై జమ్మలమడుగు నియోజకవర్గంలోని మండలాలలో నాయకులు, కార్యకర్తల్లో ఆనందం వ్యక్తమవుతుందని తెలిపారు.

## పేద రైతుల పొట్ట కొట్టే ప్రయత్నం చేయడం అన్యాయం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు టు వనిపెంట, పోరుమామిళ్ల మీదుగా అమరావతి వెళ్లే 167 బి రోడ్డు విషయంలో నేషనల్ హైవే అధికారుల తప్పుడు విధానాలతో వనిపెంట గ్రామంలో వెళ్లే రోడ్డును గ్రామంలో రోడ్డుకు సరిపడా ప్రభుత్వ స్థలం ఉన్న గ్రామంలో రోడ్డు కొలతలు వేసి గ్రామ ప్రజల ఎవరు అభ్యంతరం లేకున్న రైతుల గ్రామ ప్రజలను సమావేశపరిచి బైపాస్ విషయం తెలియజేయకుండానే దాదాపు 100 కుటుంబాల ఉపాధి దెబ్బ కొట్టే పచ్చని పసుపు, అరటి, మిరప టమోటా వంటి పచ్చని పంటలు పండే పేద రైతుల పొలాలలో బైపాస్ వేయడం అన్యాయమని ఈ సమస్యపై వనిపెంట పేద రైతులు చేస్తున్న పోరాటంలో రైతు సేవా సమితి నాయకత్వం, సభ్యులు కూడా రైతులతో కలిసి భాగస్వాములు అవుతారని ఈరోజు వనిపెంట గ్రామంలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏ వి.రమణ, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు తెలియజేశారు. రైతులు హైకోర్టులో పిటిషన్ వేసి తమ పొలాలను పోగొట్టుకొని ఉపాధి పోగొట్టుకోలేమని ఉద్యమిస్తూ ఉంటే డిసెంబర్ 12వ తేదీ నేషనల్ హైవే అధికారులు పోలీస్, రెవెన్యూ వారి సహాయంతో పచ్చని పసుపు పొలంలో సర్వే కొలతలు వేసే ప్రయత్నం చేస్తుంటే వనిపెంట గ్రామ ప్రజలు రైతులు అడ్డుకునే పోరాటంలో రైతు సేవా సమితి నాయకత్వం కూడా పాల్గొని అధికారుల ప్రయత్నాన్ని అడ్డుకోవడం జరిగిందని భవిష్యత్తులో కూడా రైతు సేవా సమితి వనిపెంట గ్రామ ప్రజల,రైతుల ఉద్యమంలో భాగస్వామ్యం అవుతుందని రమణ తెలియజేశారు. తమ పోరాటాన్ని రైతులు న్యాయబద్ధంగా ఉద్యమిస్తుంటే నేషనల్ హైవే అధికారులు బలవంతంగా రైతుల పొట్ట కొట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని . నేషనల్ హైవే అధికారులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని వదిలి గ్రామం లోపలనే రోడ్డు వేయాలని రమణ అన్నారు. గురువారం జరిగిన ఈ రైతుల సమావేశంలో గ్రామ ప్రజలు, రైతులు కటారి వీరన్న, భూమి రెడ్డి శ్రీనివాసులు,కోటయ్య గారి గురుమోహన్, బాల నరసింహారెడ్డి, కామిశెట్టి శివగుప్త, రాజా, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ బద్వేలు మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** యుటిఎఫ్ బద్వేలు మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. గురువారం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పరిశీలకులుగా, జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మం డల గౌరవాధ్యక్షులుగా పాల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులుగా ఎస్. దేవానందం, సహాధ్యక్షులుగా వై. రామయ్య,, సి.శివ భారతి, ప్రధాన కార్యదర్శిగా సి.కంచిరెడ్డి, ట్రెజరర్ గా ఎ.లాజరయ్య, మండల కార్యదర్శులుగా సి.హెచ్.సాగర్, ఆర్.రాజా, ఎస్.బాలయ్య, ఎన్.విజయభాస్కర్, నాగజ్యోతి, కె.శ్రీనివాసులు, ఎం.గుర్రయ్య, కె.వెంకటసుబ్బయ్య, కె.థామస్ ఫ్రాన్సిస్, ఆర్.వెంకటసుబ్బయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మాదన విజయ కుమార్, టి.శివ ప్రసాద్, కె.సుధాకర్, సి.కంచిరెడ్డి, ఎస్.దేవానందం, పి.వి.చంద్రశేఖర్, పబ్బతి చక్రపాణి, శ్రీకాంత్, కె.మురళీకృష్ణ, వెంకటేశ్వర రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఆర్.రమణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకుంటున్నాయన్నారు, ప్రభుత్వ విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై జరుగు ధర్నాను జయప్రదం చేయండి

### ఆర్ఎస్‌యు పిలుపు




**కడప, మేజర్‌న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు విజయవాడ ధర్నా చౌక్‌లో జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కడప కేంద్రంలో విలేకరుల సమావేశంను ఆర్ఎస్‌యు నాయకులు గురువారం ఆర్ఎస్‌యు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు నాయకులు గురు మోహన్. కొండయ్య లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 7400 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని. ఈనెల 19 తేదీన విజయవాడ కేంద్రంలో ధర్నా చౌక్‌లో కార్యక్రమానికి ఆర్ఎస్‌యు రాష్ట్ర కమిటీ తెలుపునిచ్చిందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక అనేక ఇబ్బందులు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాకేం సంబంధం లేదనే విధంగా ఉండడం చాలా బాధాకరమన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పిలుపునిచ్చిన చలో విజయవాడకు విద్యార్థులు. భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు కుమార్, రాఘవ, రామ్మోహన్, జస్వంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డిని కలిసిన హర్షారెడ్డి




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం ముసల్ రెడ్డి పల్లె పంచాయతీ లచ్చుంపల్లి ఆయకట్టు చైర్మన్ హర్షారెడ్డి టిడిపి నూతన జిల్లా అధ్యక్షుడు చదిఎ రాళ్ల భూపేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. కడప జిల్లా జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి గా ఉన్న భూపేష్ రెడ్డిని టిడిపి జాతీయ అధ్యక్షుడు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. భూపేష్ రెడ్డి 2024 ఎన్నికల్లో టిడిపి తరపున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జిగా యువకుడైన భూపేష్ రెడ్డి పార్టీని బలోపేతం చేశారు. భూపేష్‌రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని హర్షారెడ్డి ఆకాంక్షించారు.

# ఘనంగా వినోద్ మిశ్రా 27వ అమరవీరుల దినోత్సవం

### వినోద్ మిశ్రా ఆశయాలను కొనసాగిస్తాం

### సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్






**బద్వేల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ , లెనినిస్ట్ స్థాపనకర్త వినోద్ మిశ్రా 27వ అమరవీరుల వార్షికోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి , అనంతరం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసిన సిపిఐ ఎంఎల్ బద్వేల్ ఏరియా ప్రతినిధుల బృందం. ఈ సందర్భంగా జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్, కే జక్కరయ్య మాట్లాడుతూ1970 కాలంలో ప్రారంభంలో భయంకరమైన ఎదురుదెబ్బలు మరియు విచ్ఛిన్నం తర్వాత పార్టీని పునర్నిర్మానం చేసి ఉన్నారు. జబల్పూర్లోని సూర్యకేష్ మిశ్రాకు వినోద్ మిశ్రా జన్మించారు . కుటుంబం 1955లో కాన్పూర్కు మారింది. వినోద్ మిశ్రా ఆదర్శ్ బంగా విద్యాలయ ఇంటర్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత ఆయన కన్యాకుబ్జ డిగ్రీ కాలేజీ నుండి పట్టభద్రుడయ్యాడు మరియు గణితంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యయనాల కోసం క్రైస్ట్ చర్చి డిగ్రీ కాలేజీలో చేరాడు. 1966 లో దుర్గాపూర్లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీలో చదువుకున్నాడు. వినోద్ మిశ్రా వామపక్ష విద్యార్థుల బృందంతో సంబంధం కలిగి ఉన్నాడు, వారు త్వరలోనే (ఏఐసిసిసిఆర్)తో సంబంధాలను పెంచుకున్నారు. వినోద్ మిశ్రా విద్యార్థి ర్యాలీలు మరియు క్యాంపస్ సమ్మెకు నాయకత్వం వహించాడు. 1969 మధ్య నాటికి ఆయన ఒక ప్రొఫెషనల్ విప్లవకారుడిగా మారారు. 1970ల ప్రారంభంలో వినోద్ మిశ్రా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్–లెనినిస్ట్) (ఏఐసిసిసిఆర్) నుండి ఏర్పడింది, దుర్గాపూర్ స్థానిక ఆర్గనైజింగ్ కమిటీకి కార్యదర్శి అయ్యాడు. అయితే, అతను (మహదేవ్ ముఖర్జీతో పాటు) అరెస్టు చేయబడ్డాడు. పోలీసుల దారుణమైన దెబ్బల తర్వాత అసన్సోల్ ఆసుపత్రిలో కొంతకాలం గడిపిన తర్వాత, అతన్ని బహరంపూర్ సెంట్రల్ జైలుకు పంపారు. వినోద్ మిశ్రా జైలు లోపల రాజకీయ కార్యకలాపాలు కొనసాగించారు. ఈ నేపథ్యంలోనే ఆయన స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు కే. బాబు, ఎస్ .మహబూబ్ బాషా, సి .నారాయణ, టి .చంద్రపాల్, ఐ. శివరాం, కే. రమణ, నరసింహ, పాండు, రంతు భాష, శేఖర్, బాల గురయ్య, మోహన్, పోలయ్య, దైవ దానం, కత్తి నారాయణ, మహిళా నాయకురాలు కన్నమ్మ, గురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కడప డి.ఎస్పీ




పెండ్లిమర్రి మేజర్‌న్యూస్, కడప డిఎస్పి వెంకటేశ్వర్లు గురువారం నాడు పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించిన ఆయన సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ చల్లని దొర, ఎస్సై మోహన్ కుమార్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించిన శాస్త్రవేత్తలు



కమలాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టీ చదివిరాల గ్రామంలో వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు నుండి ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి , ప్రిన్సిపల్ సైంటిస్ట్ కె సునీల్ కుమార్ , పి శ్రీవల్లి సైంటిస్ట్, మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి. శనగ, కుసుమ, కంది పంటలను పరిశీలించినారు. చదివిరాల గ్రామంలోని ము నీంద్ర అనే రైతుకి కంది ఇక్రిసెట్ రకమైన ఐసీజీవి 21333, (స్వల్ప కాలరకం) మినీ కిట్‌ను ఇవ్వడం జరిగినది. డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐసిజివి 21333 అనె కంది రకము 130 నుంచి 140 రోజుల పంట కాల పరిమితిని కలిగి ఉంటుందని మంచి దిగుబడినిస్తుందని మన ప్రాంతానికి అనుకూలమని తెలిపారు. ప్రస్తుతం పూత దశలో కంది పంట సాగులో ఉన్నది. మరూక ఆకు మచ్చ పురుగు,, శనగ పచ్చ పురుగు, మరియు తామర పురుగులు గమనించడం జరిగినది. వీటి నివారణ కొరకు డాక్టర్ సునీల్ కుమార్ గారు స్పైనో సాడ్ 0.3 యం.ఎల్ ఒక లీటరు నీటికి లేదా స్పిన్తోరామ్0.5యం.ఎల్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే శనగ పంటలు శనగపచ్చ పురుగు నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి 19. 19.19 ఒక ఎకరాకు రెండు కిలోలు చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. అలాగే కుసుమ పంటలు శనగపచ్చ పురుగు లేదా పొగాకు లద్దపురుగు నివారణకు క్లోరిపై రిఫాస్ రెండు యం.ఎల్ లేదా ఇమామిక్ ఇన్ బెంజెంట్ 0.4 గ్రాములు చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన తౌహిద్ ఖాన్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిని వైసీపీ కడప నగర ఆర్టీఐ అధ్యక్షుడు పఠాన్. తౌహిద్ ఖాన్ తాడేపల్లి లోని కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఆర్టీఐ నగర అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్లు ఓపిక పడితే మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని ప్రజల పడుతున్న కష్టాలను తెలుసుకొని వాళ్ళ తరపున మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని జగన్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. తన నియామకానికి సహకరిం చిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకి, మాజీ మేయర్ సురేష్ బాబుకి ఈ సంధర్భం గా తౌహిద్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను తనకు నేరుగా తెలియజేయవచ్చున్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా ప్రజా దర్బార్ నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని స్వయంగా కలవడానికి వచ్చే ప్రజలు వారి ఆధార్ కార్డును మరియు రేషన్ కార్డును తీసుకొనిరావాలని తెలిపారు.

# సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమంలో
## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడపను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో గురువారం అధికారుల తో కలిసి మన కడప, స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహించి, కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ నివాసాల వద్ద చెత్త, చదారాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నివాసాల్లో వినియోగించిన వ్యర్థాలను, చెత్తను, చెత్త బండికే అందించాలన్నారు. మురుగు కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్ వేయడం వల్ల మురుగు తొలగక, నిలిచిన మురుగు వల్ల దోమల ఉత్పత్తి అవ్వడంతో పాటు దుర్గంధం వల్ల అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉందన్నారు. స్వచ్ఛ కడప గా మార్పు చెందితేనే ఆరోగ్యంగా జీవిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప నూతన ఏసీబీ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సీతారామ రావు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** అవినీతి నిరో ధక శాఖ( ఏసీబీ) డీఎస్పీగా జి సీతారామా రావు గురువారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాలో ఎస్బి డీఎస్పీగా పని చేస్తూ కడప ఏసీబీ డీఎస్పీగా బదిలీ పై వచ్చారు. ఈయన స్వస్థలం అనంతపురం జిల్లా తాడిపత్రి 1995వ బ్యాచ్ ఎస్ఐగా కర్నూల్ లో పనిచేశారు. అప్పట్లోనే ఏసీబీలో ఎస్ఐగా పని చేశారు. 2020లో డిఎస్పీగా పదోన్నతి పొంది కర్నూల్ కౌంటర్ ఇంటెలిజెన్సీలో డిఎస్పీగా పని చేశారు. శ్రీకాకుళం డిఎస్పీగా పని చేసే సమయంలో తిరుమల కల్తీ నెయ్యి పై నియమించిన సిట్ లో ఈయన ఒకరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వల్లూరులో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో గల భవిత కేంద్రం లో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా అధికారులు ఎంఈఓ-1 ఎస్.కరీముల్లా, ఎంఈఓ-2 విజయరెడ్డి, వల్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యేసయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎంఈఓ-1 ఎస్.కరీముల్లా మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల్లో మానసిక, శారీరక వికాసం సాధించేందుకు ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు, తల్లిదండ్రులు ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, పిల్లలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ, థెరపీలు అందించడం ద్వారా వారి జీవితంలో మార్పు తీసుకురావచ్చని తెలిపారు, ఎంఈఓ-2 విజయరెడ్డి మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో అందిస్తున్న ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి సేవలు దివ్యాంగ పిల్లలకు ఎంతో ఉపయోగకరమన్నారు, పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, వారు ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యేసయ్య మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలపై సమాజం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు, వారికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే వారు తమ ప్రతిభను వెలికి తీయగలరని పేర్కొన్నారు, భవిత కేంద్రం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు, అనంతరం భవిత కేంద్ర వర్కర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు రోజువారీగా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, థెరపీల వివరాలను వివరించారు, తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలను కేంద్రానికి తీసుకురావడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర సిబ్బంది అలివేలమ్మ, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ అందించడమే మన లక్ష్యం

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ అందించడమే అధికారులుగామన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం బద్వేల్ ఎన్జీవో హెూమ్‌లో మెడికల్ ఆఫీసర్స్ నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ వి.వి. నరసింహారెడ్డి పాల్గొన్ని ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందేలా చూడటంలో క్షేత్రస్థాయి సిబ్బంది వార్డు హెల్త్ సెక్రెటరీస్ మరియు మునిసిపల్ సిబ్బంది పాత్ర కీలకమని ఆయన తెలిపారు. బద్వేల్ పట్టణంలో5 ఏళ్ల లోపు పిల్లలందరికీ 100% వ్యాక్సినేషన్ అందించడమే మన లక్ష్యమని, ఏ ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యొక్క సంబంధించి సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు గతంలో ఇచ్చిన మొబైల్ ఫోన్లు సరిగా పని చేయకపోవడం వలన అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను అర్ధం చేసుకుని కూటమి ప్రభుత్వం రాష్ట్రం మొత్తం అంగన్వాడీ కార్యకర్తలకు అందించిన నూతన మొబైల్స్ ను ప్రొద్దుటూరు అర్బన్ , రూరల్ ప్రాజెక్టు పరిధి లోని అర్బన్ 232 మొబైల్స్, రూరల్ -165 మొబైల్స్ ను స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిడిపిఓ జి.భాగ్య లక్ష్మి, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకీరప్ప 6వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని మురారి చింతల గ్రామానికి చెందిన పకీరప్ప 6వ వర్ధంతి సందర్భంగా ఇప్పట్ల గ్రామ సమీపాన ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన కుమారుడు బాబా హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజనం వడ్డించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పకీరప్ప కోడలు మరియు మనవడు కూడా పాల్గొని వృద్ధులకు భోజనం అందించారు. తండ్రి పకీరప్ప జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని బాబా హుస్సేన్ తెలిపారు.

# దాడి కేసులో ముగ్గురికి జైలు శిక్ష

**మైదుకూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలము వరదాయపల్లె గ్రామానికి చెందిన ముగ్గురికి మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ శ్రీ ఎస్.కె ఖాజా మొయినుద్దీన్ గారు 3 నెలలు జైలు శిక్ష లేదా ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున జరిమానా విధించినట్లు మైదుకూరు అర్బన్ సిఐ కె రమణారెడ్డి తెలిపారు. గురువారము ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016 సంవత్సరం లో బోరు బావి దగ్గర కట్టెలతో రాళ్లతో శ్రీమతి రామిశెట్టి శాంతమ్మ ను దాడి చేసిన ముడుమాల వేణుగోపాల్ రెడ్డి మరియు ఉడపా వెంకటేశ్వర్లు మరియు ముడుమాల కల్పన వీరు ముగ్గురు వరదాయపల్లె గ్రామం మైదుకూరు మండలం అని వారి పై cr.no.236/2016 u/s 324,509r/w 34 IPC గా నమోదు చేసినారని, విచారణ అనంతరము, బాధితురాలిపై దాడి చేసింది నిజమేనని రుజువు కావడంతో ముగ్గురికి మూడు నెలలు జైలు శిక్ష లేదా ఒక్కొక్కరికి మూడు వేలు చొప్పున జరిమానా విధించారు. కాగా తమ తరపున వాదనలు వినిపించిన దాడి చేసిన వారికి శిక్షపడేలా చేసిన ఏపీపి షేక్ మహమ్మద్ సమీర్ కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కేసులో కోర్టు కానిస్టేబుల్ డి.వి.రమణ మరియు ప్రాసెస్ కానిస్టేబుల్ పకీరప్ప సకాలంలో సాక్షులు కోర్టు నందు హాజరు చేయడమైనది.

# దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

## డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** అన్ని దానాల్లో కెల్లా రక్తదానం ఎంతో గొప్పదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర అన్నారు. గురువారం ఆ కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు, ప్రమాదాల సంభవించినప్పుడు రక్తహీనత ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలు అవుతారన్నారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ డా.సుధాకర్ మాట్లాడుతూ కళాశాల నుంచి 25 మంది విద్యార్థులు రక్తదానం చేయడంలో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. ఇలాంటివి సహజ పునరాభివృద్ధికీ తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సొసైటీ జిల్లా ప్రత్యేక అధికారి విశ్వేశ్వర నాయుడు, కోఆర్డినేటర్ సుధాకర్, అధికారిణి ఎస్రా బేగం, వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు గంగాధర్, నాగలక్ష్మీదేవి, రామక ృష్ణ మాధవరావు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీచరణి కి మాట ప్రకారం

# చెక్కు అందజేత

## ఎమ్మెల్యే ప్రోత్సాహంతో - క్రీడాకారులు హర్షం




**కమలాపురం మేజర్‌న్యూస్ :** వన్డే ప్రపంచకప్ గెలిచిన మహిళా జట్టులో సభ్యురాలైన క్రికెటర్ శ్రీచరణి కి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం శ్రీచరణికి ప్రకటించిన రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసంహారెడ్డి తో కలిసి వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఆమె విజ్ఞప్తి మేరకు కడప జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆ నిధులు వినియోగించనున్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహకం పట్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు